ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 51    సంచిక : 12    అభివృద్ధి మాసపత్రిక    అక్టోబర్, 2022



## మన పర్యావరణ వ్యవస్థ

**ప్రధాన వ్యాసం**

జంతు వైవిధ్యం

ధృతి బెనర్జీ, సి. రఘునాథన్

**ప్రత్యేక వ్యాసం**

భూగర్భ విజ్ఞాన పరిశోధనలు

డా॥ ఎస్. రాజు

**విశిష్ట వ్యాసం**

సముద్ర గర్భ దర్శనం

డా॥ మనీశ్ మోహన్ గోరె

ఆంధ్రప్రదేశ్‌లో అటవీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ

టి. నాగమణీశ్వరి



మమ్మల్ని కలవండి : https://www.facebook.com/pages/Yojana-journal

ISSN : 0971-8729

e-mail: yojanatelugu@gmail.com e-mail: yojana.telugu@nic.in

**అక్టోబర్, 2022** సంపుటి : 51 సంచిక : 12 **యోజన**

సీనియర్ సంపాదకులు : పి. కృష్ణ వందన
ఎడిటర్ (ఇంగ్లీష్) : సుచిత చతుర్వేది
సంపాదకుడు : మహమ్మద్ సిరాజుద్దీన్
జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్) : డి.కె.సి. హృదయనాథ్
కవర్ డిజైన్ : బిందువర్మ

*ఆనోభద్రా క్రతవో యన్తు విశ్వత:*
*(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యల విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడుతున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం : రూం నెంబర్–660 సూచనాభవన్ సి.జి.ఓ. కాంప్లెక్స్ లోధీ రోడ్ ; న్యూ ఢిల్లీ–110003. ఫోన్. 011-24362971.
ఈ–మైల్ : yojanace@gmail.com;
వెబ్ సైట్ : www.yojana.gov.in;
www.publicationsdivision.nic.in;
యోజన ఇంగ్లీష్ రూమ్ నెం 647, సూచనా భవన్, సి.జి.ఓ. కాంప్లెక్స్ లోధీ రోడ్ న్యూఢిల్లీ–110003.

మా ప్రతినిధులు : అహ్మదాబాద్ : సుమన్ బెన్ ఏ.మచ్చుర్; బెంగుళూరు : బి.కె. కిరణ్మయి; చెన్నై : సంజయ్ ఘోష్; గువహటి : మారూఫ్ ఆలం; హైదరాబాద్ : పి. కృష్ణ వందన; కోల్‌కత : ఖుర్షిద్ మాలిక్; ముంబయి : ఉమేష్ సదాశివరావు ఉజ్గరె ; తిరువనంతపురం : రాయ్ చాకో; జలంధర్ : శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భుబనేశ్వర్ : ఇతిశ్రీ సింగ్ రాథోర్.

**సూచన :** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాసకర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు. వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.
ఈ పత్రికలో వచ్చే ప్రకటనలలోని నిజానిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలో ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా :**
యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవత్సర చందా రూ. 230/– రెండు సంవత్సరాలకు రూ. 430/– మరియు మూడు సంవత్సరాలకు రూ. 610/– విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.

**నూతన చందాలు, రెన్యూవల్, ఫిర్యాదులకు సంప్రదించండి : యోజన (తెలుగు), రూమ్.నెం. 204, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 80.**
**ఫోన్. 040-29550352** లేదా
**ఈ–మెయిల్ :** yojanatelugu@gmail.com;
www.pdjucir@gmail.com

## ఈ సంచికలో...


1. **జంతు వైవిధ్యం** 5
   – ధృతి బెనర్జీ
2. **భూగర్భ విజ్ఞాన పరిశోధనలు** 9
   – డాక్టర్ ఎస్.రాజు
3. **సముద్రగర్భ దర్శనం** 13
   – డా. మనీశ్ మోహన్ గోరె
4. **జీవ స్వర్గం** 17
   – సి. శివపెరుమాన్
5. **గుజరాత్ రాష్ట్రాన్ని సుసంపన్నం చేస్తున్న జీవవైవిధ్యం** 22
   – ఆర్. కె. సూగూర్
6. **జలవనరుల సద్వినియోగం** 24
   – భరత్ లాల్
7. **ఆంధ్రప్రదేశ్‌లో అటవీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ** 27
   – టి. నాగమణీశ్వరి
8. **విజ్ఞాన విపంచి** 35
9. **ఈశాన్య రాష్ట్రాలలోని జీవవనరులు** 37
   – రాజేంద్ర ఆదక్
10. **హరిత టెలికాం** 40
   – సంజీవ్ బంజల్
11. **భారతీయ జల యోధులు** 42
   – డా॥ వి.సి. గోయల్
12. **ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ భరోసా** 45
   – డాక్టర్ పుల్లయ్య దూదేకుల
13. **పోలీస్ సంస్మరణ దినం ప్రాముఖ్యత** 48
   – డా. పి. మోహన్ రావు
14. **తెలంగాణలో సమర్థవంతంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ** 50
   – ఏ. ఎస్.కుమార్
15. **సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌పై పూర్తి నిషేధాన్ని విధించిన ప్రభుత్వం** 52
   – కె.ఎస్.ఎస్. బాపూజీ
16. **ప్రపంచానికే ఆదర్శప్రాయుడు – గాంధీజీ !** 55
   – డా నాగసూరి వేణుగోపాల్
17. **భక్తి, జాతీయవాద ఉద్యమం** 60
   – మలయ్ రక్షిత్


**పేజీల సంఖ్య – 64**

Sales Emporia : New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road;New Delhi-110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 201, BWing, 07thFloor, Kendriya Sadan, Belapur-400 614 (Phone: 022-27570686). Kolkatda: 8, Esplanade East-700 069 (Phone: 033- 22486696). Chennai: 'A' Wing, RajajiBhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram:Press Road; Near Govt.Press-695 001 (Phone: 0471- 2330650). **Hyderabad:Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone:040-27535383).** Bengaluru: First Floor, 'F'Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone: 080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455).Ahmadabad:4-C, Neptune Tower, 4th Floor, Nehru Bridge Corner, Ashram Road,Ahmadabad-380 009, (Phone: 079-26588669). Guwahati; House No. 4, Pension Para Road-781 003 (Phone: 030-2665090).

# ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ భరోసా

- డాక్టర్ పుల్లయ్య దూదేకుల

**భారత ప్రభుత్వం సామాజిక భద్రత చర్యల్లో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఆహారభద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రతి సంవత్సరం ఐదు లక్షలకు పైగా చౌక ధరల దుకాణాల (ప్రజా పంపిణీ వ్యవస్థ) ద్వారా దేశంలో 81 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు 600ల లక్షల టన్నులకు పైగా ఆహార ధాన్యాలను రాయితీపై అందిస్తుంది. భారతదేశంలో అనేక పథకాల ద్వారా ఆహార భద్రత కలిగించడంలో ప్రజా పంపిణీ పథకం గణనీయమైన పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. అయితే దేశంలో ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తి పెంచి, గ్రామీణ ప్రాంతాల్లో ఆహార శుద్ధి, ప్యాకింగ్ శీతల గోదాముల వంటి వసతులు కల్పన వల్ల ఆహార సరఫరా వ్యవస్థలో మార్పులు వస్తే, తద్వారా పంపిణీ పెంచగలిగితే ప్రజలలో పౌష్టికత పెరుగుతుంది.**

సెప్టెంబర్ నెలను పోషకాహార మహోత్సవంగా (పోషన్ మార్ట్) జరుపుకోవాలని మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ తరుణంలో పోషకాహారం ప్రాధాన్యతను వివరిస్తూ, పోషకాహార లోపంపై పోరుకు ప్రజలందరూ కలిసి రావాలని అన్నారు. "ఆహారాన్ని బట్టి మన మానసిక, భౌతిక వికాసం ఉంటుంది. విభిన్న రంగాల్లో పిల్లల శక్తి సామర్థ్యాల ప్రదర్శనలో పౌష్టికాహారానిది ప్రధాన పాత్ర. గర్భంలో ఉన్నప్పటి నుంచి అందిన పోషక ఆహారాన్ని బట్టి చిన్నారుల్లో మానసిక వికాసం, ఆరోగ్యం ఉంటాయి. తల్లికి మంచి పౌష్టికాహారం లభించడం కూడా పిల్లలకు ముఖ్యమే, పోషకాహార ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం". ఈ దిశగా గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో పోషకాహార వారోత్సవాలు, మహోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

ఆహార భద్రత అనగా "ప్రజలకు, వారికి కావలసిన మౌలిక ఆహారం అన్ని కాలాల్లో భౌతికంగాను, ఆర్థికంగానూ తప్పనిసరిగా అందుబాటులో ఉండే విధంగా చేయడమే ఆహార భద్రత" – ఆహార వ్యవసాయ సంస్థ (FAO).

"ఆరోగ్యవంతమైన, చురుకైన జీవనాన్ని కొనసాగించడానికి ఆహారం ప్రజలందరికీ సరిపడా పరిమాణంలో అన్ని కాలాలలో అందుబాటులో ఉండడం ఆహార భద్రత" – ప్రపంచ అభివృద్ధి నివేదిక – 1986.

అందుబాటులో ఉన్న ఆహారాన్ని కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక స్థోమతను ప్రజలు కలిగి ఉండడమే ఆహార భద్రతగా చెప్పవచ్చును.

**ఆహార భద్రత భావనాలు**

- ప్రజలు తమ రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి అవసరమైన పోషక విలువలు గల ఆహారం లభించాలి.
- ఆరోగ్యవంతమైన జీవనానికి ఆహారం కావలసిన పరిమాణంలో లభించాలి.
- తమకు కావాల్సిన పరిమాణంలో పోషక విలువలు గల ఆహారం కొనుగోలు చేయడానికి కావలసిన ఆర్థిక స్తోమత లేదా కొనుగోలు శక్తి ఉండాలి.
- రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారలభ్యత దీర్ఘకాలిక ప్రాతిపదికన నిలకడగా కొనసాగాలి.

ఆహారం అనే భావన ఆహార ధాన్యాలకు మాత్రమే పరిమితమై ఉండకూడదు. మొదట ఆహార ధాన్యాలను మాత్రమే పరిగణించినా క్రమంగా పాలు, పాలు పదార్థాలు, ఆకుకూరలు, పండ్లు, చేపలు, గుడ్లు మరియు మాంసకృతులు తదితర ఆహార పదార్థాలు కూడా ఈ భావన పరిధిలోకి రావాలి. ఇవన్నీ సమతుల ఆహారంలో భాగం, కాబట్టి ఆహార భద్రత విస్తృత అర్థంలో ఆహారధాన్యాలతో పాటు ఇతర పోషకాహార పదార్థాలు కూడా చేర్చుకోవాలి, అప్పుడే మానవుని యొక్క రోగ నిరోధక శక్తి క్రమంగా పెరుగుతుంది.

**ఆహార భద్రత వ్యవస్థ**

దేశంలో ఉన్న ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ప్రస్తుతం మనదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా "ఆహారభద్రత" వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన అనేక చర్యలు తీసుకుంటూ, 2013లో జాతీయ ఆహార భద్రత చట్టం తీసుకువచ్చింది. ఈ క్రింది అంశాలు ఆహార భద్రత వ్యవస్థలోకి వస్తాయి.

- ప్రస్తుతం పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినంతగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ప్రోత్సహించడం.
- ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంపొందించడానికి, రైతులకు ప్రోత్సాహకరంగా ఉండేవిధంగా దిగుబడికి కనీసం మద్దతు ధర చెల్లించడం.
- ఆహారధాన్యాలను మరియు ఇతర సంబంధిత ఉత్పత్తులను సేకరించి మిగులును గిడ్డంగుల్లో భద్రపరచుటకు తగిన వసతులు ఏర్పాట్లు చేయడం.
- ప్రజలకు పౌష్టికాహారం పొందడానికి శాసనబద్ధమైన హక్కు కల్పించడం.
- గ్రామీణ/పట్టణం లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అన్ని కాలాలకు ఆహార ధాన్యాలు లభించే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రోత్సహించడం.

రచయిత : హెచ్ ఓ డి అండ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాల, నంద్యాల, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఈ–మెయిల్ : pullaiahapril20@gmail.com

✦ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ షాపులు నిర్వహించి, ఆహార ధాన్యాలను మరియు ఇతర పోషక ఉత్పత్తులను తక్కువ ధరలకు ప్రజలకు విక్రయించే ఏర్పాటు చేయడం.

**జాతీయ ఆహార భద్రత చట్టం 2013 (NFSA-2013)**

ప్రజల ఆహార భద్రతపై నిబద్ధతను మరింత బలోపేతం చేయడానికి, ప్రజలకు పౌష్టికాహారం అందించి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని భావించింది, ఇందుకోసం భారత ప్రభుత్వం 2013 లో పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదించిన జాతీయ ఆహార భద్రత చట్టం 2013 (NFSA) ను అమలు చేస్తోంది.

**ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యాలు**

- దారిద్య రేఖ దిగువన ఉన్న ప్రజలకు ముఖ్యమైన నిత్యవసర వస్తువులను అందుబాటులోకి తేవడం.
- పేదల కొనుగోలు శక్తికి తగిన విధంగా సబ్సిడీ నిర్ణయించి తక్కువ ధరకు విక్రయించడం, కాల వ్యవధి కూడా వారికి అనుకూలంగా నిర్ణయించడం.
- పేద కుటుంబాల అవసరాలకు తగినంత పరిమాణంలో వస్తువులను అందజేయడం.

ప్రజా పంపిణీ వ్యవస్థలో గుర్తించిన లబ్ధిదారులకు అనగా దారిద్రరేఖ దిగువన ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డు, అంత్యోదయ అన్న యోజన కార్డులు మరియు అన్నపూర్ణ కారులు జారీ చేయడం జరుగుతుంది. వీరికి ప్రభుత్వం నిర్ణయించిన కోట ప్రకారం బియ్యం, గోధుమలు, పంచదార మరియు ఇతర నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుంది. తెల్ల రేషన్ కార్డుదారులకు కుటుంబంలో ఉన్న ఒక వ్యక్తికి ఐదు కేజీల బియ్యం, అంత్యోదయ అన్న యోజన కార్డుల దారులకు కుటుంబానికి గరిష్టంగా 35 కేజీల బియ్యం ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరకు పంపిణీ మరియు అన్నపూర్ణ కార్డు వారికి 10 కేజీల బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం వలన మన దేశంలో ఆహార భద్రతకు ప్రజా పంపిణీ విధానం తోడ్పాటును అందిస్తుంది.

**పునర్నిర్మిత ప్రజా పంపిణీ వ్యవస్థ (RPDS)**

ఈ పథకాన్ని 1992 జనవరి నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కరువు ప్రాంతాలు, ఎడారి ప్రాంతాలు, సమగ్ర అభివృద్ధి పథకం క్రింద వచ్చే ప్రాంతాలలో 1775 బ్లాక్ లకు ఈ పథకాన్ని విస్తరించింది. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో నివసించే వినియోగదారులు కూడా నిత్యవసర వస్తువులను అందుబాటులోకి తేవడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. 1995 అక్టోబర్‌లో మరొక 671 బ్లాక్ లను అదనంగా ఈ పథకం విస్తరించడం జరిగింది. ఉపాధి హామీ పథకం కింద వచ్చే అన్ని బ్లాకులను ఈ పథకం కింద చేర్చింది, వీటి కింద 2446 బ్లాకులు ఉన్నాయి.

**లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (TPDS)**

ప్రజా పంపిణీ వ్యవస్థలో క్రమక్రమంగా సంస్కరణలు అమలు చేస్తూ దారిద్ర రేఖ దిగువన ఉన్న పేదరికానికి ఆహార ధాన్యాలను తక్కువ ధరకు విక్రయించడం ప్రవేశపెట్టింది. ఈ విధానం నూతన పథకంలో ప్రభుత్వం ద్వంద్వం ధరల విధానం ప్రవేశపెట్టింది. 1996 డిసెంబర్‌లో లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీనివల్ల దేశంలోని పేదరికంతో బాధపడే 420 మిలియన్ల మంది జనాభాకు ప్రయోజనం చేకూరింది.

**అంత్యోదయ అన్న యోజన (AAY)**

కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ అన్న యోజన పథకాన్ని 2000 డిసెంబర్ 25న ఆవిష్కరించింది. ఈ పథకం లక్ష్యం పేదలకు చౌక ధరలకే బియ్యం లేదా గోధుమలు అందించడం. అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు గరిష్టంగా 35 కేజీల బియ్యం లేదా గోధుమలు అందజేస్తారు. ఆయా రాష్ట్రాలలో నిర్ణయించిన సబ్సిడీ ధర ప్రకారం బియ్యం అందజేయడం జరుగుతుంది. ఈ పథకం భారత దేశంలో మొట్టమొదటిసారిగా రాజస్థాన్లో అమలు చేశారు. ఈ పథకం కింద లబ్ధిదారులను సర్వే ద్వారా "పేదలలో పేదలు" (పేదరిక సూచీకి దిగువన ఉన్నవారు మరియు దివ్యాంగులు) గుర్తించి తర్వాత, వారికి అధిక సబ్సిడీ ధరలతో కొనుగోలు చేసే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం రెండుసార్లు విస్తరించబడింది, మొదటిసారి జూన్ 2003 తర్వాత ఆగస్టు 2004లో అదనంగా పేదవారిని గుర్తించి ఈ పథకంలో చేర్చడం జరిగింది. ఈ పథకం వలన సుమారు రెండు కోట్ల మందికి పైగానే లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారు.

**ఇంటి వద్దకే రేషన్ సరుకులు – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరోసా**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాణ్యమైన బియ్యం, ఇతర సరుకులను రేషన్ కార్డుదారుల ఇంటి వద్దకే సరఫరా చేస్తోంది. ఈ పథకం జనవరి 1, 2022 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. బియ్యం లో నాణ్యత, పంపిణీలో పారదర్శకత లక్ష్యంగా ఈ పథకాన్ని చేపట్టడం జరిగింది (మట్టి, రాళ్లు లేకుండా, నూకలు 15 శాతానికి మించకుండా సార్ టెక్స్ చేసిన బియ్యం సరఫరా చేస్తారు). ఈ సంవత్సరం ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి ప్రతినెల 2.3 లక్షల టన్నుల బియ్యాన్ని లబ్ధిదారులకు అనగా దారిద్రరేఖ దిగువన ఉన్నవారికి (BPL), అంత్యోదయ అన్న యోజన పథకం (AAY) కార్డు దారులకు మరియు అన్నపూర్ణ కార్డుదారులకు (AP) అందజేస్తుంది.

**ముగింపు**

భారత ప్రభుత్వం సామాజిక భద్రత చర్యల్లో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఆహారభద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రతి సంవత్సరం ఐదు లక్షలకు పైగా చౌక ధరల దుకాణాల (ప్రజా పంపిణీ వ్యవస్థ) ద్వారా దేశంలో 81 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు 600ల లక్షల టన్నులకు పైగా ఆహార ధాన్యాలను రాయితీపై అందిస్తుంది. భారతదేశంలో అనేక పథకాల ద్వారా ఆహార భద్రత కలిగించడంలో ప్రజా పంపిణీ పథకం గణనీయమైన పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. మనదేశంలో ప్రజల ఆకలి బాధలను కరోనా మహమ్మారి నుంచి తీవ్ర ప్రభావం పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బియ్యం, కందిపప్పు, వేరుశనగలు మరియు ఇతర నిత్యవసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేస్తూ ప్రజల ఆకలి బాధలను కొంతమేరకైనా తగ్గించడంలో ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. ■